Andhra Jyothi
Chola investment opens four branches
Edition: Bangalore Date: 05/08/2016 Page no: 8 Clip size: H: 10 cm / W: 5 cm
India Media Monitor

# నాలుగు శాఖలతో విస్తరణ చేపట్టిన చోళ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు: చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ (చోళ) బెంగళూరు నగర శివారులో మరో నాలుగు శాఖలను ప్రారంభించడం ద్వారా తన విస్తరణ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టింది. పీణ్యా, రామనగర, బొమ్మనహళ్ళి, దేవనహళ్లిలో ఏర్పాటైన ఈ నూతన శాఖలకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లయన్ సుబ్బయ్య గురువారం శ్రీకారం చుట్టారు. వీటితో కలిపి రాష్ట్రంలో చోళ శాఖల సంఖ్య 37కు పెరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ శాఖల్లో 70 శాతం గ్రామ ప్రాంతాల్లోనూ, 20 శాతం నగర శివారు ప్రాంతాల్లోనూ ఉన్నాయని కేవలం 10 శాతం శాఖలు మాత్రమే నగరాల్లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఎన్ కంపెనీ డైరెక్టర్ కౌశిక్ నారాయణ్, మహీంద్ర మార్కెటింగ్ డీజీఎం ఇ. ప్రభు తదితరులు పాల్గొన్నారు.